విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 30, డిసెంబర్ 2023

సాంప్రదాయ కళలకు ప్రోత్సాహమివ్వాలి

నంది బాలోత్సవాల ముగింపు వేడుకలో మాజీ మంత్రి ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల: నంది బాలోత్సవాలు ఉత్సాహంగా విజయవంతంగా ముగిశాయి. శుక్రవారం స్థానిక మున్సిపల్ టౌన్‌హాల్‌లో డి.క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన బాలోత్సవల్లో మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. డా.రాకేష్‌రెడ్డి, న్యాయవాది రామ చంద్ర రావులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ సాంప్రదాయ కళలతో పాటు రాయలసీమ ప్రాంత కళలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుత కార్పొరేట్‌ప్రపంచంలో మరుగున పడిపోతున్న జానపద పద్యాలు, జానపద నృత్యలును ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. డా. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్న టాలెంట్ ను బయటకు తీయడం కోసం బాలోత్సవం పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సెల్ ఫోన్లకు అలవాటు పడిపోతున్న పిల్లలకు నంది బాలోత్సవాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. న్యాయవాది రామచంద్రరావు మాట్లాడుతూ పిల్లలు ఆటపాటల్లో పాల్గొనడం ద్వారా వారిలో మానసికోల్లాసం, ఉత్సాహం పెరగడంతో పాటు వారు చదువు పైన ఆసక్తి పెరుగుతుందన్నారు. నంది బాలోత్సవాలకు విద్యార్థులు తరలి రావడంతో రెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో కోలాటం, శాస్త్రీయ నృత్యం, అకాడమిక్ కార్యమాలు తెలుగులో మాట్లాడటం, వేషాధారణ,మట్టి బొమ్మలు, జానపద కళలు, క్విజ్,వ్యాస రచన పోటీల తోపాటు దాదాపు 39 రకాల కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో నంది బాలోత్సవ ఆహ్వాన సంఘం గౌరవ సలహాదారులు రామరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి మౌలాలి, సభ్యులు కిరణ్, కిషోర్, భాస్కర్, జాన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా.నాగరాజు, మాణిక్యం శెట్టి,జానవిజ్ఞాన నాయకులు గోపాల్, బాలోత్సవం సభ్యులు నరసింహ, బాలవెంకట్, శివ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలో ఖాళీలు భర్తీ చేయాలి

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర - నంద్యాల : ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవికి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.35లక్షల పోస్టులు భర్తీ తోపాటు గ్రూప్ -1, 2 అభ్యర్థులకు వయో పరిమితిని పెంచాలన్నారు. నిరుద్యోగభృతి రూ.3 వేలు, విద్యుత్ శాఖ, వ్యవసాయ పరిశోధన, పశుసంవర్ధక శాఖ పోస్టులను విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర ఖాళీల భర్తీ చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో డాక్టర్స్, నర్సు, ల్యాబ్ టెక్నీషియన్స్, అటెండర్లు, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు పోస్టులు భర్తీ చేయాలని ఎమ్మెల్యే రవికిషోర్‌రెడ్డికి వినతిపత్రం అందజేయాలన్నారు. వీటీ పై తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తెలియజేయాలని నిరుద్యోగులకు అండగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అంజి రవి విష్ణు స్వామి పాల్గొన్నారు.

విద్యుత్తు బిల్లులు పెంపుతో నడ్డి విరుస్తున్న వైసీపీ

విశాలాంధ్ర-బనగానపల్లె: కరెంట్ బిల్లులు పెంచి ప్రజల రెడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వమని మాజీ ఎమ్మె ల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. మండల పరిధిలోని క్రైవ గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావేదికను ఉద్దేశించి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కరెంటు బిల్లులు ఇప్పటికి 9 సార్లు పెంచి ప్రజల సొమ్ము దోచుకుంటున్న అసమర్ధ ప్రభుత్వం, గడిచిన నాలుగున్నర ఏళ్లలో కరెంటు బిల్లులు మూడు రెట్లు పైగా పెరిగినాయని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి రాగానే యువగళం పథకం ద్వారా రాష్ట్రంలోని 20 లక్షల నిరుద్యోగులకు ఉపాధి, ప్రతి నిరుద్యోగికి 'యువగళం నిధి' కింద నెలకు రూ. 3 వేలను ఇస్తుందని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రకటించిన 6 పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ముదుళ్ల రఘునాథ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అక్బర్ బాషా, నజీర్, ప్రసాద్, హుస్సేన్, శేఖర్ రెడ్డి, పకూర్ బాషా, పిపి మురళి మోహన్ రెడ్డి ,జనసేన నాయకులు భాస్కర్,కార్యకర్తలు, నాయకులు ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎక్స్ గ్రేషియా అందజేత

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల పట్టణం 22వ వార్డు రైతు నగరానికి చెందిన పబ్లిక్ హెల్త్ వర్కర్ కాశమ్మ ఈ నెల 9న అనారోగ్య కారణంతో మృతి చెందగా, ఆమె కుటుంబీకులకు 2 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును మునిసిపల్ చైర్ పర్సన్ మాబునిసా అందజేశారు. మునిసిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి,మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ వెంకట దాస్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, వార్డ్ కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

నిర్ణీత ధరకు మద్యం విక్రయించాలి

విశాలాంధ్ర -బనగానపల్లె: మద్యాన్ని నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దేవిరెడ్డి రామ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బనగాన పల్లె పరిధిలోని ప్రభుత్వం మద్యం దుకాణాలను డీపీఈవోకే మణికంఠ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో ఎస్సై బత్తుల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బ్రిటీష్ పాలన నడుస్తోంది-మాజీ మంత్రి

విశాలాంధ్ర - చాగలమర్రి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రిటీష్ పాలన నడుస్తుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. మండలం లోని పెద్దబోధనంలో శుక్రవారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీని మాజీ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ కాలనీల్లో ఇంటింటికి తిరిగి బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పత్రాలు అందజేశారు. ఎస్సీ కాలనీ వాసులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన మాజీ మంత్రి టీడీపీ అధికారంలోకి రాగానే కాలనీల్లో రహదారులు, ఇతర అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాత్రమే అంగన్వాడీ, కార్మికులు గుర్తు పెట్టు కుంటున్న వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం వారి ఆవేదన. కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, ఐటీడీపీ తాలుకా ఉపాధ్యక్షులు శెగ్నారెడ్డి, టీడీపీ నాయకులు కొలిమి ఉసేన్వలి, కొలిమి షరీఫ్, మౌలాలి, హనీఫ్, నాయకులు ఇన్నారెడ్డి, ఓబులేసు, చంద్రశేఖర్రెడ్డి, కుమార్రెడ్డి, శాంతయ్య, రమణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల నిరసనకు మాజీ మంత్రి మద్దతు

మండల వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి: స్థానిక దీక్షా శిబిరం వద్ద ఏఐటీయసీ నాయకులు చంద్రకళ, వహీదా, ఇందుమతి, హసనమ్మ, సీఐటీయూ నాయకులు పద్మావతి, సంజమ్మ, నాగమణి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. చాగలమర్రి పట్టణంలో దీక్షా శిబిరం వద్ద మాజీ మంత్రి భూమా అఖిలప్రియ చేరుకుని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలప్పు మాత్రమే వైసీపీకి మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, కార్మికులు గుర్తుంటారని, మిగిలినప్పుడు వారు పడే కష్టాలు కనపడవా అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీలకు పండ్ల రసమిచ్చి దీక్షను విరమింపజేశారు.

ప్రజా సాధికార యాత్ర కాదు.. వైసీపీ అహంకార బస్సు యాత్ర

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల గాంధీచౌక్ లో ప్రజా సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతున్నదని ఈ యాత్ర వైసీపీ అహంకార యాత్రలా కనపడు తుందని ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఐయుఎంఎల్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆపార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మౌలానా అబ్దుల్ సలాం, రాష్ట్ర వైఎస్ ప్రెసిడెంట్ మౌలానా రఫీవుద్దీన్ లు మాట్లాడుతూ వైయస్సార్ సిపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఏఒక్క హామీ కూడా పూర్తి చేయలేదని, ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలు కూడా ఏ ఒక్కటి పూర్తి చేయలేకపోయారని, దుల్హన్ పథకం, విదేశీ విద్య, వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడటం, ఇస్లామిక్ బ్యాంక్ ఇలాంటివెన్నో నెరవేర్చలేదని పేర్కొన్నారు. ప్రత్యేకహోదా, సారా నిషేధం, ఉద్యోగుస్తులు, అంగన్వాడీల వేతనాలు పెంచకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నంద్యాలలో ముస్లిం మైనార్టీలకు ఏమి చేశారో చెప్పి బస్సు యాత్ర చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐయుఎంఎల్ జిల్లా యూత్ నాయకులు హారూన్, నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి అబ్బాస్ పాల్గొన్నారు.

ఇరు వర్గాలు ఘర్షణ

విశాలాంధ్ర- ప్యాపిలి: మండల కేంద్రమైన ప్యాపిలిలోని శుక్రవారం శ్రీరామ థియేటర్ ఆవరణలో గురిగారిప్రవీణ్,మరియు నవీన్, కళ్యాణ్, వికలాంగుడైన నరసింహులు, కళ్యాణ్‌తల్లి సుంకులమ్మ, వారు శ్రీరామ థియేటర్ దగ్గరున్న విషయం తెలుసుకొని వారిపై కోళ్ల ఫారం కాలనీకి చెందిన చెంచు గారి కృష్ణ, కుమారులు రాజశేఖర్, రాజేష్ ,ఓబులేసు, ఓబుల్దారిపల్లి మద్దిలేటి కుమారుడు హుసేని,బొలోరో జీప్ నెంబర్ ఏపీ 31 ఈఎం 31 87 అనే వాహనములో సినిమా థియేటరుకు చేరుకొని వారు దాడి చేశారు. ఈ సంఘటనలో ప్రవీణ్, నవీను, వికలాంగులైన నరసింహులు, కళ్యాణి తల్లి సుంకులమ్మ వారిపై ఇనుప రాడ్లతో దాడి చేశారు. ఈ దాడిలో ప్రవీణ్ కు ఎడమచెవి పై పొడవుగా బలమైన రక్త గాయమైనది. చుట్టుపక్కల వాళ్ళు అందుబాటులోకి రాగా వారిని వదిలిపెట్టి పారిపోయారు. గాయపడిన వారిని డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మేరకు రాజశేఖర్, రాజేష్, ఓబులేసు, హుసేని, నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు భూ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నందికొట్కూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గత 20,30 సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమిని సాగు చేసు కుంటూ జీవం చేస్తున్న 129 మంది భూమిలేని నిరుపేద లబ్ధిదారులకు శుక్రవారం నందికొట్కూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్థర్ భూమి హక్కు పట్టా పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ కార్యక్రమం చేపట్టడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని శాతనకోట మజార జంగంపాడుకు చెందిన ఏడుగురికి సెంటు భూమి లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూపంపిణీ ద్వారా భూ అర్హత పట్టాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ రమాదేవి, తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, పగిడాల మండల నాయకులు చిట్టిరెడ్డి, పాలమర్రి జీవన్ సుందర్రాజు, రెవిన్యూ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడులో దొంగల హల్చల్

విశాలాంధ్ర - వెలుగోడు : మండల కేంద్రమైన వెలుగోడులో నాలుగు చోట్ల దొంగలు హల్చల్ చేశారు. వేంపెంట రస్తాలో వైన్ షాప్‌లో పైన రేకులు కట్ చేసి, కేసులు ఎత్తుకెళ్లారు. రైస్ మిల్లులో కూడా దొంగతనం జరిగిందని, జూనియర్ కాలేజీలో దొంగలు రూ.20 వేల వరకు దొంగతనం చేసారని, వినాయకగుడిలో దొంగలు తాళాలు పగులకొట్టి, దొంగతనం చేసారని సమాచారం. ఈవిషయంపై పోలీసులను సంప్రదించగా దొంగలు దొంగతనానికి ప్రయత్నించారనికానీ ఏమీ పోలేదన్నారు. ఒకేరోజు రాత్రి నాలుగు చోట్ల దొంగలు దొంగతనానికి పాల్పడటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

జ్యోతి విద్యా నికేతన్ పాఠశాలలో...

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్ల శుక్రవారం జ్యోతి విద్యానికేతన్ పాఠశాలలో కల్చరల్ కార్నవల్ కార్యక్రమం ఘనంగానిర్వహించారు. సైకాలజిస్ట్ మోటివేషన్ సాండ్ర సుధీర్‌కుమార్ మాట్లాడుతూ గురువులను గౌరవించాలని, తోటి విద్యార్థులతో స్నేహ భావంగా మెలగాలని పిల్లలు మంచి చదువు నేర్చుకొని ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఆయన కోరారు. ముఖ్య అతిథులుగా మండల అధికారి ఎంఈఓ-1 వెంకటరామిరెడ్డి,-2 వెంకట సుబ్బయ్యలు పాల్గొన్నారు. కరస్పాండెంట్ సవిత్నాద్ రెడ్డి, ప్రిన్సిపల్ సింధూరి ఉపాధ్యాయులు మరియుపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీమంతానికి హాజరైన తాతీరెడ్డి దంపతులు

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : ప్రముఖ జువెలరీ అవ్వారు గౌరీనాథ్ కోడలు పవిత్ర శ్రీమంతం మహోత్సవానికి న్యాయవాది, తెలుగుదేశంపార్టీ నాయకులు తాతిరెడ్డి.తులసిరెడ్డి, సతీమణి కొత్తపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీ దంపతులు హాజరయ్యారు. శుక్రవారం పట్టణంలోని రామాలయ దేవాలయంలో జరిగిన మహోత్సవ కార్యక్రమ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో పవిత్ర గౌతమ్, గౌరీనాథ్ సతీమణి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు- ఎమ్మెల్యే గంగుల

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: జగనన్న ప్రభుత్వంలోఅర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్. జంబులదిన్నె గ్రామ సచివాలయ పరిధిలోని సర్వాయిపల్లెలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులసిఫార్సులుంటేనే పథకాలు అందేవన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి గడపకు సంక్షేమపథకాలు అందుతూ ఉన్నాయన్నారు. ప్రతిగడపకు వెళ్లి వారికి అందిన సంక్షేమ పథకాలు వివరిస్తూ బుక్లెట్ అందజేసి సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మిదేవి, వైసీపీ మండల అధ్యక్షులు బుద్దా చంద్ర మోహన్‌రెడ్డి, సర్పంచ్ ఉమా, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, మండల బూత్ కన్వీనర్ పల్లె గురు ప్రసాద్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జల కృష్ణారెడ్డి, నాయకులు కపురం శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపిన అంగన్వాడీలు

డోన్ : మాట్లాడుతున్న ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గభవాని

కోవెలకుంట్ల : తహసీల్దార్ కార్యాలయం ఎదుట కబడ్డీ ఆడుతున్న అంగన్వాడీలు

నందికొట్కూరు: అంగన్వాడీల నుద్దేశించి మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర- డోన్: అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్రప్రధాన కార్యదర్శి దుర్గ భవాని, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సుంకయ్య హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో 18 రోజుల సమ్మె ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి జి.అబ్బాస్ అధ్యక్షతన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 18 రోజులుగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఆడపడుచుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని వారు విమర్శించారు. ఎన్నికలకు ముందు అంగన్వాడి అక్క, చెల్లెమ్మలని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు అక్క చెల్లెమ్మలు రోడ్డున పడేలా చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన ఈ ముఖ్యమంత్రికి త్వరలోనే మహిళలు సరైన గుణపాఠం చెప్తారని వారన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతానికి కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కన్వీనర్ సుగుణమ్మ, కో-కన్వీనర్ జులేఖ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, ఏపీ మహిళా సమాఖ్య నాయకురాళ్లు లక్ష్మీదేవి, దేవమణి, హసీనా, ఏఐటీయూసీ నాయకులు ఎస్.కె.రామమోహన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ డోన్ కార్యదర్శి ఎస్తేరమ్మ, సెక్టార్ లీడర్స్ సుగుణ, స్వర్ణ, సరస్వతి, మంగమ్మ, జయలక్ష్మి, నాగేంద్రమ్మ, నీరజ, శ్రీదేవి అంగన్వాడిలు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల :మండల కేంద్రమైన కోయిలకుంట్ల శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి నిరువదిక సమ్మె18వ రోజుకు చేరింది. అంగన్వాడీలు కబడ్డీ ఆడుతూ నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి న్యాయం చేస్తుంది. కానీ అంగన్వాడీల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయం అన్నాడు. తక్షణమే ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని ఆయనప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం సుధాకర్, అంగన్వాడి జిల్లా నాయకులు వెంకటలక్ష్మి ,సరస్వతి మరియు మండల పరిధిలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నందికొట్కూరు: గత పది రోజుల నుంచి అంగన్వాడి మహిళా కార్మికులు వారి సమస్యల పరిష్కారానికి సమ్మె కొనసాగించడం జరుగుతుంది వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి, రాష్ట్ర నాయకులు రమేష్ బాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందర అంగన్వాడి టీచర్లు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, మహిళా సంఘం, ఆటో వర్కర్స్ యూనియన్, హమాలి వర్కర్స్ యూనియన్ సంఘాలు వారికి మద్దతు తెలియజేశారు. ఈసందర్భంగా రఘురాం మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మొద్దు నిద్ర వీడి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గత కొన్ని రోజుల నుంచి వారి సమస్యల పరిష్కారానికై చేస్తున్న సమ్మెను విరమింప చేసి వారి సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో సమ్మెను ఇంకా తీవ్ర ఉధృతంగా చేస్తామన్నారు.

వెనుక వేగం - ముందు అడ్డం

విశాలాంధ్ర - శిరివెళ్ళ : మండలంలోని 40 వ జాతీయ రహదారి వెంట ఉన్న హెూటళ్లు డాబాల వద్ద కార్లు లారీలు ఇతర పెద్ద వాహనాల పార్కింగ్ అధికమయ్యిందని సర్వీస్ రోడ్డుకు వెళ్ళే మార్గాన్ని వాహనాలు పార్కింగ్ చేసి ఆక్రమించు కొంటున్నాయని వాహనదారులు, టూ వీలర్లు పేర్కొంటున్నారు. జాతీయ రహదారిపై వెనక అతి వేగం తో దూసుకొచ్చే కార్లు ముందు సర్వీస్ రోడ్డును ఆక్రమించుకొని పార్గింగ్ చేసిన వాహనాలతో పలువురు టూవిలర్లు ఇతర వాహన డ్రైవర్లు తీవ్ర అసహనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మోటార్ సైకిల్‌ను టిఎన్ బిఆర్ 7785 కారు ఢీ కొనడంతో శిరివెళ్లకు చెందిన కటిక హరిప్, షేక్ సోహెల్ మరొక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. శిరివెళ్ల మెట్ట సమీపంలోని క్రాసింగ్ వద్ద జరిగిన ప్రమద విషయం తెలుసు కున్న శిరివెళ్ళ ఎస్సై సురేష్ తన పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాయ పడ్డ వారిని 108 వాహనం ద్వారా నంద్యాల కు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని గోవిందపల్లె, యర్రగుంట్ల శిరివెళ్ల గ్రామాల పరిధిలోని జాతీయ రహదారి వెంట ఉన్న హెూటళ్లు డాబాల వద్ద రోడ్డును అక్రమించు కొని పార్కింగ్ చేసే వాహన డ్రైవర్ల పై హెూటల్ డాబా యజమానుల పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

2న జిల్లాస్థాయి పొట్టేళ్ల పోటీ

విశాలాంధ్ర- పాములపాడు : మండల పరిధిలోని వాడలలో నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆర్.సి.ఎం. సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పొట్టేళ్ల పోటీ నిర్వహిస్తున్నట్లు సంఘ పెద్దలు శుక్రవారం తెలిపారు. జనవరి 2న 10 గంటలకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో పాల్గొనే వారు రూ. 300 ప్రవేశ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈపోటీలు ఆర్.సి.ఎం.చర్చి ఆవరణలో నిర్వహించడంజరుగుతుందని వివరించారు. గెలుపొందిన పొట్టేళ్లకు బహుమతులు వరుసగా 15 వేలు, 10 వేలు, 5వేలు, 3 వేలుగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగల పొట్టేలు దారులు 89780 36038, 95153 25161 సంప్రదించవచ్చన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రముఖ సామాజికవేత్త జవహర్‌నాయక్ పేర్కొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ్యకార్మికులు సమ్మెబాట పట్టడంతో విచ్చలవిడిగా రోడ్లపై చెత్తాచెదారం కుప్పలు పేరుకుపోవడంతో ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనారోగ్యం పాలవుతున్నారని, కరోనా విజృంభిస్తున్న తరుణంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వం పై పంతానికి పోకుండా రాష్ట్ర ఆర్థిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా, సమ్మె విరమించే విధంగా చూడాలన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర - వెలుగోడు : మండల పరిధిలోని గుంతకందాలలోని సుంకులమ్మ వీధిలో విద్యుత్ స్థంభం పూర్తిగా ప్రమాదం స్థాయిలో ఉంది. విద్యుత్ స్థంభం కింద పడకుండా సపోర్టు కొరకు కర్రలు పెట్టారు. విద్యుత్ అధికారుల దృష్టికి నాలుగు రోజుల క్రితమే తీసుకెళ్లామని, కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు అన్నారు. ప్రమాద కరంగా మారిన విద్యుత్ స్థంభం మార్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

జగన్ ప్రభుత్వంలోనే యువతకు భవిష్యత్

విశాలాంధ్ర - నంద్యాల: జగన్ ప్రభుత్వంలోనే యువతకు భవిష్యత్ ఉందని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే శిల్పారవి కార్యాలయంలో నాగరాజు నాయక్, దీపక్ నాయక్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, మహిళలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి స్వాగతం పలికారు. వీరంతా గతంలో టీడీపీలో ఉంటూ పార్టీకి పనిచేశారని, అయితే వీరిని టీడీపీ విస్మరించడంతో విసుగుచెంది పార్టీని వీడటం జరిగిందన్నారు. వైకాపా పార్టీ బలోపేతానికి కృషిచేయాలని వారిని ఎమ్మెల్యే కోరారు. శనివారం నంద్యాలలో నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జయప్రకాష్ రెడ్డి, 38వ వార్డు ఇంచార్జ్ టివి రమణ, అప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, కౌన్సిలర్ మేసా చంద్రశేఖర్, శంకర్ నాయక్, వైయస్సార్ జోనల్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహమిస్తా

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : క్రీడాకారులకు ప్రోత్సహించడం కోసమే కార్తీక్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ అని నియోజకవర్గం నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వైసీపీ కార్యాల యంలో క్రీడాకారులకు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు సంయుక్త ప్రకటన చేస్తూ క్రీడాకారులకు ప్రోత్సహించడం కోసమే, గ్రామస్థాయిలోని క్రీడాకారుల నుంచి నైపుణ్యాన్ని వెలికి తీసి వారి అభివృద్ధికి పాటుపడెల తమ కార్యచరణ ఎల్లప్పుడూ వుంటుందన్నారు. గతంలో తాము రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఆతిథ్యమిస్తూ తమ సొంతఖర్చులను క్రీడాకారుల కోసం వెచ్చించామని గుర్తు చేశారు. బహుమతులు వరుసగా రూ.లక్ష ట్రోఫీ, రూ.50వేలు,ట్రోఫీ, రూ.20వేలు,ట్రోఫీ, రూ.10వేలు, ట్రోఫీగా నిర్ణయించడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ జనవరి 2 వరకు ఉండగా.. పోటీలు జనవరి 6న ఎటువంటి ప్రవేశ రుసుం చెల్లించనవసరం లేదన్నారు. తమ వద్దకు వచ్చిన ఏ క్రీడాకారుడికైనా తమ వంతుగా సహాయ సహకారాలు చేస్తూ వారికి ప్రోత్సహించడంలో ముందుంటున్నామని తెలిపారు.

ఉద్యోగులపై అసత్య ఆరోపణలు చేయడం తగదు - ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర -కోడుమూరు : ఏపీ ప్రభుత్వ మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,తదితర ఉద్యోగులపై బిజెపి నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఏఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రంగస్వామి అన్నారు.పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆయన ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా బి. రంగస్వామి మాట్లాడుతూ కోడుమూరులోని ఏపిమోడల్‌స్కూల్‌లో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులపై బీజేపీనాయకులు తమ రాజకీయ లబ్ధికోసం నిజానిజాలు తెలుసు కోకుండగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులపై నిరాధారమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక అమ్మాయి, అబ్బాయిల మధ్య సమస్య వారి ఇంటి దగ్గర జరిగితే,ఆ విషయాన్ని తీసుకొచ్చి స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఆందోళన చేయడం మంచిది కాదన్నారు.నిజనిజాలు తెలుసుకున్న తర్వాత ఎవరిది తప్పుంటే,వారిపై పోరాటం చేయాలి కానీ తల్లితండ్రి తర్వాత గురువు అనే పదాన్ని మరిచిపోయి విద్యార్థినీలను, ఉపాధ్యాయులను కించపరిచి వారిపై విరుచుకు పడడం చాలా దారుణమన్నారు.అనవసర అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని, తక్షణమే కేసు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్‌గా అధికారులు,పోలీసులకు విన్నవిస్తున్నామన్నారు.ఏపీ మోడల్‌స్కూల్ విద్యార్థుల చదువులను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆకతాయిల నుంచి వారికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సిద్దు, ప్రవీణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ మద్యపాన నిషేధ హామీని తక్షణమే అమలు చేయాలి

ఏపీ మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సంపూర్ణ మద్యపాన నిషేధం తక్షణమే అమలు చేయాలని ఏపీ మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపీ మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వరలక్ష్మి అధ్యక్షత వహించగా ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ ,శ్రావణి ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నగర కార్యదర్శి బిసన్నలు మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష హోదాలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలు చేస్తూ మద్యపానం వల్ల చాలా కుటుంబాల చితికి పోతున్నాయన్నారు. తాను అధికారంలో చేపడితే సంపూర్ణ మద్యపానం నిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చి మహిళా ఓట్లతో అధికారాన్ని చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా మద్యపానం నిషేధాన్ని హామీని అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా దొరకని రకరకాల కొత్త కొత్త కల్తీ మద్యం బ్రాండ్లను, జే బ్రాండ్లను , రాష్ట్ర ప్రభుత్వ స్వయంగా విక్రయిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్‌గా మారుస్తున్నారన్నారు జె బ్రాండ్ మద్యాన్నం తాగి చాలామంది ప్రజలు అనారోగ్యంతో హాస్పిటల్ పాలవుతున్నారని మరి కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలో ఉన్నాయని స్వయాన హాస్పిటల్ అధికారులు చెబుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేధ హామీ ని అమలు చేయాలని లేనిపక్షంలో 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు అనంతరం ఎక్సైజ్ డిసి శ్రీలతకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా నాయకురాలు అమినాబి ,ఆశా బి, రేణుకమ్మ , సుధా దేవి , పావని,ఆశా బేగం , నాగేంద్రమ్మ, సులోచన, విజయ, జయమ్మ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాపిర్ భాషా ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 12 ,13 తేదీలలో కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు జరగనున్న వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న పిలుపునిచ్చారు.శుక్రవారం పత్తికొండలోని శాంతిటాలెంట్ పాఠశాలలోవజ్రోత్సవ గోడపత్రికలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సేవలో నిర్విరామ కృషి చేస్తూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు పాత్ర పోషిస్తూ ఎస్టీయూ ఒక ఉన్నత సంఘంగా కొనసాగుతూ ఉందని తెలిపారు. నేడు ఉపాధ్యాయులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ఉద్యమాలుచేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గోకారి, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్స్ కొత్తపల్లి సత్యనారాయణ, కుంపటి నారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శు లు చంద్ర శేఖర్, బలరాం, ఆర్థిక కార్యదర్శి మారుతి , నాయకులు వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె ఉధృతం..ఏఐటీయూసీ, సీఐటీయూ, ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏఐకెఎస్ మద్దతు

విశాలాంధ్ర-నెట్ వర్క్ : అంగన్వాడీల సమ్మె మరింత ఉధృతంగా మారుతోందని ప్రభుత్వ అవాస్తవ ప్రకటనతో వారిలో మరింత పట్టుదల పెరిగింది. 18వ రోజు శుక్రవారం రైతు, కార్మిక ,జర్నలిస్ట్ సంఘాల, ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి ధర్నా చౌక్ వరకు అంగన్వాడీలకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. సిఐటియూ నగర కార్యదర్శి సాయిబాబా, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీలు ఆందోళనలను తీవ్రతరం చేశారు. రెండు చేతులకు తాళ్లు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఏపీ రైతుసంఘం రాష్ట్రకార్యదర్శి కె జగన్నాథం, జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,మాజీ మంత్రి మూలింటి మారెప్ప, కర్నూలు నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ టీజీ భరత్,జనసేన జిల్లా కో ఆర్డినేర్ హర్షద్,ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర,చిన్న రామాంజ నేయులులు దీక్షా శిబిరానికి చేరుకొని అంగన్వాడీలకు సంఘీభావం ప్రకటించారు.ప్రభుత్వ సమస్యలు పరిష్కరిస్తే తప్ప సమ్మె విరమించేది లేదని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, ఈశ్వర్, కృష్ణారెడ్డి, సిఐటియు నగర కార్యదర్శి విజయ్,సుదాకరప్ప, రఫీ, ప్రభాకర్, డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు, కృష్ణారెడ్డి, రాము, నల్లన్న, రహేమాన్,హనుమంతు జయరాంరెడ్డి,ఈశ్వర్ రెడ్డి,అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

డా.స్వరూపారాణి సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : డా. స్వరూపారాణి సేవలు వెలకట్టలేనివని ప్రొఫెసర్ డా.రాజేష్ చెప్పారు.కర్నూలు మెడికల్ కాలేజి ఫార్మ కాలజీ డిపార్ట్ మెంట్ నందు శుక్రవారం ప్రొఫెసర్ డా.రాజేష్ ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన డా.స్వరూపారాణిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ప్రభుత్వ ఉద్యోగంలో 32 ఏళ్లుగా నిజాయిలతీ, నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన డా.స్వరూపరాణి సేవలను సహా అధ్యాపకులు కొనియాడారు. డా.స్వరూపరాణి మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ మొత్తం ఒక కుటుంబంలా ఉండి తనను సన్మానించండం ఆనందాన్ని ఇచ్చిందన్నారు.కార్యక్రమంలో సహా అధ్యాపకులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం విక్రేతల అరెస్ట్

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : పట్టణంలోని అమరావతి నగర్‌లో అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ముతున్న స్థావరాలపై సుబ్బు పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించి కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అమరావతి నగర్ లో బోయ కుమార్ మూడు టెట్రా బాక్సులు, బోయ కాశమ్మ వద్ద ఒక బాక్స్ స్వాధీనం చేసుకున్నట్లు సిఐ హరికృష్ణ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. పట్టణంలో ఎవరైనా సరే అక్రమ కర్ణాటక మద్యం నాటు సారా అమ్మినట్లు తెలిస్తే ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి కఠినమైన కేసులు బహించడం జరుగుతుందని సీఐ హరికృష్ణ హెచ్చరించారు. ఎస్సై శివప్రసాద్, కర్నూలు డిటిఎఫ్ ఎస్ఐ స్వామినాథన్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలలో ప్రతిభను కనబరచండి

విశాలాంధ్ర - వెల్దుర్తి : రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఎంతో వష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలలో యువతీయువకులు పాల్గొని వారి ప్రతిభను కనబరచాలని పత్తికొండ ఎమ్మెల్యే కె.శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా ఆడుదాం.ఆంధ్ర పోటీ లను వెల్దుర్తిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహించగా, ఎమ్మెల్యే కె.శ్రీదేవమ్మ పాల్గొని క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని యువతీయువకులలోని ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు గొప్ప కార్యక్రమాన్ని సిఎం జగన్ స్వీకారం చుట్టారన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల దాడికి నిరసనగా..

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలో గురువారం సాయంత్రం రాజు కమ్యూనిటీ సెక్రటరీ, శివ శానిటేషన్ సెక్రెటరీ 12 వార్డు నందు విధులను నిమిత్తం హాజరుకాగా నవాజ్ అనే వ్యక్తి వార్డు అమినిటి సెక్రటరీ రాజు పైన భౌతికంగా దాడి చేసినందుకు నిరసనగా శుక్రవారం ఎమ్మిగనూరు మున్సిపల్ ఉద్యోగులు, వార్డు సచివాలయ సిబ్బంది దాడికి నిరసనగా మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి అక్కడి నుండి సోమప్ప సర్కిల్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి దాడి చేసిన వారిని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణ పోలీస్ స్టేషన్ లో వినతి పత్రాన్ని అందజేశారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా ఉండడానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు, పోలీస్ అధికారులకు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు ఆపాలి-

జి.రంగన్న సీపీఐ పట్టణ కార్యదర్శి

ప్రజలకు పనులు చేయించాల్సిన ప్రభుత్వం తన అలసత్వం వల్ల పని జరగకపోతే సచివాలయ ఉద్యోగిపై దాడులు చేయడం తగదని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న డిమాండ్ చేశారు. 11వ వార్డు సచివాలయంలో ఇన్చార్జిగా విధులు నిర్వర్తిస్తున్న ఆర్ రాజు మున్సిపల్ డి ఆదేశాల మేరకు డ్రైన్ కొలతలు తీసుకున్నందుకు పెద్ద కమేలా ప్రాంతానికి వెళ్లడం జరిగిందన్నారు. ఆ ప్రాంతంలో కుళాయి వేయించుకునే విషయంలో ఆప్రాంతంలో ఉన్న నవాజ్ అనే వ్యక్తి సచివాలయ ఉద్యోగిపై దాడి చేయడం సరైనది కాదన్నారు.

టీడీపీలోనే ముస్లిం,మైనార్టీలకు పెద్దపీట

విశాలాంధ్ర- ఆదోని రూరల్ : తెలుగుదేశం పార్టీలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కిందని టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్చార్జి గుడిసి కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కుమ్మర వీధిలో టిడిపి సీనియర్ నాయకుడు, ఆర్ ఎంపి వైద్యుడు మహబూబ్ బాషా నివాసంలో ముస్లిం మైనార్టీ టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణంలో మటన్ దుకాణాలు పెట్టుకున్న కటిక నిరుపేదలు ఉన్నారని, కటిక కులస్తుల సంఖ్య ఎక్కువగా ఉన్నదని దివంగత నేత టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు కటిక సంఘానికి కమ్యూనిటీ హాల్ ఉమ్మడి జిల్లా పరిధిలో నంద్యాల పట్టణంలో,ఎమ్మిగనూరు పట్టణంలో నిర్మించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కటిక సంఘం నాయకుల విజ్ఞప్తి మేరకు ఆదోని పట్టణంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన పేద ప్రజలకు పక్కాఇల్లు మంజూరు చేస్తామని,అర్హులైన పేద వారికి పెన్షన్లు అందిస్తామని సూచించారు. కటిక సంఘం నాయకుల డిమాండ్స్ మేరకు చంద్రబాబు అచ్చం నాయుడు దృష్టికి తీసుకువెళతానని విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులో కటిక కులస్తులకు మంచి పదవులు వస్తాయని కలిసికట్టుగా టీడీపీ జెండా ఎగర వేసేందుకు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ముస్లిం,మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ముందుగా కటికే సంఘం నాయకులు గుడిసె కృష్ణమ్మకు సేవ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు గోపాల్,టిడిపి మండల సీనియర్ నాయకుడు మురళి,సయ్యద్,వాషిం ఖాద్రి, లక్ష్మిరెడ్డి,భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే మహిళ మృతి

విశాలాంధ్ర -కర్నూలు : మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని 16వవార్డు పరిధిలోని బుధవారపేటలో బహిర్భూమికి వెళ్లి లక్ష్మి (30) అనే మహిళ మృతి చెందింది. సంఘటన స్థలానికి టి.జి భరత్ వెళ్లి పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల ప్రాంగణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్ గుంతలో పడి మహిళ చనిపోయారన్నారు. సెప్టిక్ ట్యాంక్ మూసివేయకపోవడంతోనే ఈప్రమాదం జరిగిందన్నారు. మహిళ మృతికి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులకు తక్షణమే రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు. గతంలో ఇక్కడే బాలుడు చనిపోయారని.. అయినప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో మరొకరి ప్రాణాలు పోయాయన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కోవాలని ఆయన అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ వద్ద పరిశుభ్రతతో పాటు సరైన సదుపాయాలు తప్పక కల్పించాలని భరత్ కోరారు. సెప్టిక్ ట్యాంక్‌లను మూసివేయాలన్నారు. నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పోరేటర్ విజయ కుమారి, మాజీ కార్పోరేటర్లు రామాంజనేయులు, పామన్నలు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు



విశాలాంధ్ర - కర్నూలు సిటీ : విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం పర్యవేక్షక ఇంజనీరు టి.పి.ఇ, తిరుపతి శ్రీనివాసబాబు హెచ్చరించారు. శుక్రవారం కర్నూలు విద్యుత్ శాఖ కార్యాలయ సిబ్బందితో ఆయన సమీక్షించారు. అనంతరం పుల్లారెడ్డి కాలేజీ 23/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం నుండి సరఫరా అవుచున్న బి.తాండ్రపాడు ఫీడరు క్యాంపు సెక్షను, ఓర్వకల్లు సెక్షను అకస్మికంగా 207 సర్వీసులను తనిఖీ చేశారు. వీటిలో 19 సర్వీసులు అదనపులోడు కేసులకు రూ.45వేలు, 2. సర్వీసులు మాల్ ప్రాక్టీసు క్రింద రూ10వేలు, 2 సర్వీసు విద్యుత్ చౌర్యం రూ.2వేలు జరిమానా విధించారు.

ఉపాధి హామీ తనిఖీలో ఏడుగురు సిబ్బందిపై..

విశాలాంధ్ర-హాస్పిటల్: కర్నూలు జిల్లలోని పెద్దకడబూరు మండలం లో జరిగిన 16 వ రౌండ్ ఉపాధి హామీ సామాజిక తనఖీలో మండల ఉపాధి హామీ సిబ్బంది ఏడు మంది పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది. ఈ నెల22వ తేదీ పెద్దకడబూరు యందలి మండల కార్యాలయం యందు ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు.ఈతనిఖీలో ప్రాథమికంగా ఆరోపణలు రావడంతో ఏపీవో రామన్న, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, కంప్యూటర్ ఆపరేటర్ హరికృష్ణ, డి.ఎఫ్.టి నిర్మల, హెచ్.మురవని, చిన్నతుంబకం, పీకలబెట్ట ఫీల్డ్ అసిస్టెంట్లు నరసప్ప, బసవరాజు, నరసింహులు లను సస్పెండ్ చేసినట్లు డ్వామా పథక సంచాలకులు అమర్నాథ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-క్రిష్ణగిరి: మండల అధ్యక్షులు వెంకటరామరెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో క్రిష్ణగిరిలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. వెంకట్రాం రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు క్రిష్ణగిరి మండల కేంద్రంలో వైయస్సార్ నాయకులు,కార్యకర్తలు, అభిమానుల మధ్య కుటుంబ సమేతంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మండల అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రజలందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు.

అంగన్వాడీలకు టీడీపీ అండగా ఉంటుంది - భూమా

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ అండగా ఉంటుందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి వెల్లడించారు. శుక్రవారం నంద్యాల జిల్లా నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు గత 19 రోజులుగా వర్కర్స్ మరియు హెల్పర్స్ చేపట్టిన నిరవధిక దీక్షలకు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రను పురస్కరించుకొని అంగన్వాడి వర్కర్స్ ఎదురుగుండా సమస్యలు తప్పని సరిగా పరిష్కరించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ప్రస్తుతము ఇచ్చిన హామీలను అమలుచేయకుండా మాయ మాటలు చెబుతూ,ప్రగల్భాలు పలుకుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలక్షేపం చేస్తున్నారని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ చంద్ర శేఖర్ రెడ్డి,రైతు సంఘం నాయకులు బాలీశ్వర రెడ్డి,గోస్పాడు వెంకటేశ్వర రెడ్డి,నంద్యాల పట్టణ నాయకులు రాంపల్లె రామిరెడ్డి,మారం వినయ్ కుమార్,చలపతి,అమిదెలా చందు,బోయ వెంకటేశ్వర్లు,నంద్యాల మండల అధ్యకుడు గురునాథ్ రెడ్డి, మహేంద్ర రెడ్డి,భోగేశ్వర రెడ్డి మరియు గోస్పాడు మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు.

తల్లుల ఖాతాల్లో రూ.21.92 కోట్లు జమ



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జగనన్న విద్యా దీవెన పథకం కింద జూలై 2023 నుండి సెప్టెంబరు 2023త్రైమాసాలకు సంబంధించిన పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని జిల్లా వ్యాప్తంగా అర్హులైన 33,297 మంది విద్యార్థులకు చెందిన 30,479 మంది తల్లుల ఖాతాల్లో రూ.21.92 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.శుక్రవారం జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా జూలై 2023 నుండి సెప్టెంబరు 2023 త్రైమాసాలకు సంబంధించి పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుంచి బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ డా.జి.సృజన, ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, పాణ్యం, కర్నూలు, కోడుమూరు ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హాఫీజ్ ఖాన్, సుధాకర్, నగర మేయర్ బివై.రామయ్య, తదితరులు వీక్షించారు.

మెరుగైన పోలీసింగ్‌తో నేరాల తగ్గుదల

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు జిల్లా నందు పోలీస్ శాఖ సమర్థ వంతంగా పని చేయడం వల్లే 2023 లో నేరాలు గణనీయంగా తగ్గాయని పోలీసులు కలిసి కట్టుగా పని చేయడం వలనే సాధ్యమైందని జిల్లా ఎస్పి జి.కృష్ణకాంత్ మీడియాకు తెలిపారు.శుక్రవారం వ్యాస్ ఆడిటోరియంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసింగులో విన్నూత్న మైన మార్పులను తీసుకురావడం వల్లనే ఇది సాధ్యమైనదని, మరింత ద్విగుణీ కృత ఉత్సాహంతో 2024 లో మరింత మెరుగైన పోలీసింగ్ తో ప్రజలకు ఉత్తమమైన సేవలను అందిస్తామన్నారు. గతంతో పోల్చుకుంటే 2023లో అన్ని రకాలైననేరాల నియంత్రణలో గణనీయమైన మార్పు కనిపించింది. గతంలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఎక్కువ స్థాయి లో నేరాలను నియంత్రించడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు.

సమగ్ర శిక్షణలోని విభాగాల ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాల్సిందే

విశాలాంధ్ర -కర్నూలు జిల్లా పరిషత్ : సమగ్రహాశిక్ష కేజీబీవీసీ చెందిన సమస్యలను తీర్చేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని శుక్రవారం రాజ్ విహార్ సెంటర్లో జిల్లా పరిషత్ గాంధీ జయం విగ్రహం దగ్గర ధర్నాలను చేపట్టారు.సమగ్రశిక్ష రాజ విహార్లో మానవహారం పాల్గొన్న ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు జాతీయ నాయకులకు వినతి పత్రాలు మానవహారాలు పిలుపులోభాగంగా కర్నూలులో రాజవిహార్‌లో మానవహారం నినాదాలతో ఓరెత్తింది. అనంతరం స్వాతంత్ర ఉద్యమ పోరాట యోధుడు గాంధీ మహాత్మునికి సమగ్ర శిక్ష ఉద్యోగులు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఆ సందర్భంగా జేఏసీ నాయకులు జయ నాగేశ్వరరావు రాజు భాస్కరు నాగ రత్నమ్మ సునీత ఉమాదేవి మల్లీ చిట్టెమ్మ శాంతిమాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో దుర్గేష్ వాళ్ళ వ్యతిరేకంగా పోరాడి చివర్లో హిట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టి సావు బ్రతుకు తేల్చడానికి పిలిపిస్తే ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టారని పోరాడిన గాంధీ మహాత్ముడు రాష్ట్ర పాలకవర్గాన్ని తరిమికొట్టే విధంగా మందలించే విధంగా ఎస్ఎస్సి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించమని కలలో కనబడి హెచ్చరించమని వారు గాంధీ మహాత్మునికి వినతిపత్రం సమర్పించారు. ఉదయం ధర్నా చౌక్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశ పాల్గొన్నారు. మీపోరాటానికి వామపక్ష శక్తులు అండగా ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. జనసేన తెలుగుదేశం కర్నూలు నియోజకవర్గ ఇన్చార్జి భరత్ హర్షవర్ధన్ మాట్లాడుతూ సరైన టైంలో ఓటు వేసి తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపిస్తే మాజీ ముఖ్యమంత్రితో మాట్లాడి మీడిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మానవహారంలో కేజీబీవీలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎంఆర్సిలో పనిచేస్తున్న టిఆర్ ఎంపీ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్స్ డిటిపి అకౌంటెంట్ మెసెంజర్ రమణ వెంకట్ రాముడు శివశంకర్ దాదాభాష రాజారాం కృష్ణమూర్తి మల్లికార్జునయ్య సుధాకర్ జై చంద్ర షేక్ అన్నా తదితరులు నాయకత్వం వహించారు.కేజీబీవీలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు తదితరులు నాయకత్వం వహించారు.

పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం పెద్దకడబూరులోని స్థానిక ఎల్ఎల్‌సి కాలువలో జలదీక్షలు చేసున్న అంగన్వాడీలకు టీడీపీ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జగన్ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అంగన్వాడీ, పారిశుధ్య కార్మికులు అన్ని వర్గాల వారిని మోసం చేస్తూ సమ్మెల రాష్ట్రంగా మార్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా సుప్రీంకోర్టు నిబంధనలు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని లేనివక్షంలో టీడీపీ ప్రభుత్వంలో మీన్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు తిక్కన్న, పరమేష్, నరసన్న, ఆదాము, తేజ, ఇమ్మానియేలు, గురునాథ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని నాలుగవ సచివాలయం పరిధిలోని ఆడదాం ఆంధ్ర క్రికెట్, షటిల్ క్రీడాకారులకు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శ్రీరామ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఎంపీటీసీ నీలకంఠేశ్వర టీ షర్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు తమకు నచ్చిన క్రీడల లో పాలుపంచుకోవాలని సూచించారు.

సామాజిక న్యాయం జగన్ తోనే సాధ్యం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని మాజీ ఎంపీపీరఘురామ్, రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ భాగ్యమ్మ అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరగబోయె 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా నాల్గోసారి బాలనాగిరెడ్డి విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని వారు పిలుపునిచ్చారు.

మా సమస్యలు పరిష్కరించాలంటూ సిఎంకు వివరించాలి

విశాలాంధ్ర-వెల్దుర్తి : అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 18 రోజులుగా చేపడుతున్నారని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా సీఎం వైయస్ జగన్‌కు వివరించాలని అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల అసోసియేషన్ నాయకురాలు ఎమ్మెల్యే కె.శ్రీదేవికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నప్పటికీ అసోసియేషన్తో జరిపిన చర్యలు విఫలం కావడం, సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

శిల్పా గెలుపుకు తనయుడు కార్తీక్‌రెడ్డి దూకుడు

విశాలాంధ్ర- వెలుగోడు : ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ నాయకులు దూకుడు పెంచారు.వైసీపీ శిల్పా చక్రపాణి రెడ్డి నియోజకవర్గంలో చురుగ్గా తిరుగుతుండగా, తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డి కూడా తండ్రి గెలుపుకోసం నియోజకవర్గంలో చురుగ్గా తిరుగుతూ దూకుడు పెంచారు. ఆత్మకూరులో యువకులను ఆకట్టుకోవడానికి తనపేరిట క్రికెట్ లీగ్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. మండలంలోని కురుకుందలో ఒక కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ ప్రతి మండల కేంద్రంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తూ యువకులను ఆకట్టుకుంటున్నాడు.సామాజిక సాధికారత బస్సు యాత్ర విజయవంతం కావడానికి కార్తీక రెడ్డి కీలక భూమిక పోషించారు. కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులను కలిసి మద్దతు సేకరించారు. బస్సుయాత్ర విజయవంతం కావడంతో అదే రెట్టించిన ఉత్సాహంతో తండ్రి, తనయుడుతో పాటు నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి కూడా మండలాల్లో సుడిగాలి పర్యటన చేస్తూ వైసీపీ గెలుపుకు దూకుడు పెంచారు. మండలంలోని చర్చి కొరకు రూ.51 వేలు విరాళం ఇచ్చారు. వివిధ సంఘటనల్లో దెబ్బతిన్న వారికి తమ సొంతనిధులు విరాళంగా ఇస్తూ, ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయం కూడా బాధితులకు అందిస్తూ తమ దాతృత్వాన్ని చాటుకుంటు న్నారు. తమ గెలుపు కోసం వ్యూహాలు, ప్రతి వ్యూహం పన్నుతున్నారు. శ్రీశైలంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కొరకు వ్యాపారులు , సత్రాల యాజమాన్యం డిపాజిట్లు చెల్లించాలన్న దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి ని కూడా తిరస్కరించి , వారికి అండగా ఉండటానికి మంత్రితో కూడా ఘర్షణ పడటం ఆ వీడియో వైరల్ కావడంతో శిల్పా ప్రతిష్ట మరో మెట్టు పెరిగింది.ఏది ఏమైనా శ్రీశైలం నియోజకవర్గ%శీ% లో రెండు ప్రధాన పార్టీలు గెలుపు కోసం హెూరాహెూరీగా పోరాడుతున్నారు.

2024 ఎన్నికలే లక్ష్యం ... అందరూ గట్టి గా పని చేయాలి

పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

విశాలాంధ్ర -కర్నూల్ జిల్లా పరిషత్: శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.పలు సూచనలు చేసి, దిశా నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూకర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి మద్యం అక్రమ రవాణా జరగకుండా బార్డర్ చెక్ పోస్టులలో గట్టి నిఘా ఉంచాలి. 2024 ఎన్నికలే లక్ష్యం గా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం అందరూ గట్టి గా పని చేయాలి. ప్రజా శాంతికి భంగం కలిగించే వారి పై కఠినంగా వ్యవహరించాలి. నేర నివారణకు చర్యలు తీసుకోవాలి లైసెన్సులు కలిగిన ఆయుధాలను డిపాజిట్ చేయించాలి. రౌడీ షీటర్స్ ల యొక్క పూర్తి వివరాలు వారి కదలికల పై పూర్తి సమాచారం కలిగి ఉండాలి. ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలి. ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని గ్రామాల రూట్ మ్యాప్ ను , ఏమైనా సమస్యలుంటే ముందస్తు సమాచారం సేకరిస్తుండాలి. ట్రబుల్ మాంగర్స్ ను ముందుస్తుగా గుర్తించి బైండోవర్ చేయాలి. నాటు సారా తయారి, విక్రయ దారుల పై దాడులు నిర్వహించాలి. గ్రేవ్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తులు చేపట్టాలి. డిఎస్పీలు ప్రతి రోజులు బైండోవర్ , %చీదీఔ , చీఋూ% కేసులు, కేడిలు, సస్పెక్టుల సమాచారం తెలుసుకోవాలి. ప్రతి గ్రామాలలోని పోలీంగ్ బూత్ ల వివరాలు, పోలీంగ్ బూత్ లోకేషన్, పరిసరాలు, రూట్ మ్యాప్ గురించి పోలీసులు ఇతర శాఖల సమన్వయంతో పూర్తిగా తెలుసుకొని పని చేయాలన్నారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపోందించుకోని సమస్యల గురించి ముందుస్తు సమాచారాన్ని సేకరిస్తుండాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే పై అధికారులకు తెలియజేయాలి. ఏలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు నేర నివారణ చర్యలు తీసుకోవాలి.బైండో వర్, %చీదీఔ, చీఋూ%, ఐడి కేసుల వివరాలను ప్రతి రోజు స్పెషల్ బ్రాంచ్ ఎలక్షన్ సెల్ కు పంపిచాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ , లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు నాగభూషణం, విజయ శేఖర్, సుధాకర్ రెడ్డి, శివ నారాయణ స్వామి, పి. శ్రీనివాస రెడ్డి, సీత రామయ్య, ఇలియాజ్ భాషా మరియు సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

ఉలిందకొండలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - కల్లూరు: మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామం లో శ్రీ పెద్దమ్మ,శ్రీ సుంకులమ్మా,శ్రీ సవారమ్మ,శ్రీ గంగమ్మ, శ్రీ వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్టలు,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర గరుడ ధ్వజ స్తంభాల పూజా కార్యక్రమం, ఎర్రకత్వ గ్రామం లో వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్వతమ్మ, వాకటి మాధవి,మాదేష్, పెరుగు పురుషోత్తం రెడ్డి,ఉలిందకొండ గ్రామ ముఖ్య నాయకులు యుద్ధం రమణ,వెంకటేశ్వర్లు, రంగ స్వామి రెడ్డి,దస్తగిరి నాయుడు, శ్రీకాంత్,సుబ్బారాయుడు,కరీం, ఏర్రకత్వా గ్రామ నాయకులు నరేంద్ర చౌదరి, దొడ్డిపాడు బాష తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు భవిష్యత్ నగరం

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : కర్నూలు భవిష్యత్తు నగరమని మేయర్ బివై రామయ్య అన్నారు. “స్మార్ట్ సిటీ అనేది అవాంతరాలు లేని ప్రదేశం అని నేను నమ్ముతున్నాను, ఇక్కడ ప్రజలు అన్ని ప్రాథమిక సౌకర్యాలను పొందగలరు మరియు సులభంగా జీవించగలరని విశ్వసిస్తున్నట్లు ఆయన చెప్పారు. శుక్రవారం వెంకటరమణ కాలనీలో నూతనంగా నిర్మించిన రోడ్, లైటింగ్,పలుఅభివృద్ధి పనులను ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్‌తో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వార్డ్‌కార్పొరేటర్ రాజేశ్వర్‌రెడ్డి, గోశాల చైర్మన్ ఆదిమోహన్ రెడ్డి,జిల్లా యూత్ ప్రెసిడెంట్ సితార, ఇర్ఫాన్,భాస్కర్ రెడ్డి, లక్ష్మిపతి, శేషి రెడ్డి ,శివ మోహన్ రెడ్డి ,కృష్ణ రెడ్డి ,రాము యాదవ్ ఎంఈ,డి ఈ, ఎ.ఈ, పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పథకాల అమలు

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్య

విశాలాంధ్ర - కోడుమూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్య అన్నారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జడ్పిటిసి రఘునాథరెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మద్దయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా కుల,మత,వర్గ విభేదాలకు తావివ్వకుండా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు.గత నాలుగున్నరేళ్ళుగా వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. నాలుగు నేడు కింద ప్రభుత్వ పాఠశాలలన్నీ అత్యాధునిక సదుపాయాలతో రూపుదిద్దుకున్నాయన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థ గ్రామ వాలంటరీ వ్యవస్థలను అమల్లోకి తీసుకొచ్చి ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలను ఇంటిని అందించి,ప్రభుత్వ అన్ని సేవలను ఇంటి వద్దకే చేర్చిన ఘనత సీఎం జగన్ కే సాధ్యమైందన్నారు.వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం పట్టణంలోని స్థానిక ఎస్సీ కాలనీలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటిలో నివాసం విశ్రాంతి తీసుకుంటున్న కోడుమూరు ఎబీఎం చర్చి పాస్టర్ స్యామెల్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ నాయుడు,ప్యాలకుర్తి ఎంపీటీసీ సందప్ప,పాస్టర్ సామేల్,వేణు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ఆటలకు దూరం చేయవద్దు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ :పిల్లలని ఆటలకు దూరంగా ఉంచడమంటే వారిని అందమైన బాల్యం నుంచి దూరం గా ఉంచడమేనని స్పెషల్ పోలీస్ డిఎస్పీ ఎస్ మహబూబ్ బాష చెప్పారు. స్కూల్ ఏజిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా జరుగుతున్న నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు శుక్రవారం స్థానిక ఎలుకురుబంగ్లా నారాయణ పాఠశాల అవరణలో హై స్కూల్ జరిగాయి. ముందుగా అతిథులుగా హాజరైన స్పెషల్ పోలీస్ డిఎస్పీ దంపతులు మహబూబ్ బాషా, రెహానాక్రీడా జెండాను ఎగురవేసి, జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభించారు. సాంకతికంగా అభివృద్ధి చెందుతున్న రోజులలో మార్పులు చోటు చేసుకున్న తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆటల వల్ల కలిగే ప్రయోజనాలను గుర్తించి వారిని ఆ దిశగా ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమన్నారు. తరుచుగా క్రీడలు అడటం వల్ల పిల్లలు చదువులో చురుకు రాణిస్తారని, వీరికి నైపుణ్యం, సామర్థ్యాలు టీం విజయం సాధించడానికి అవసరమయ్యే లక్షణాలు పెంపొందించుకుంటారని అన్నారు. ఆర్ఐ అన్వర్ భాష, దుర్గా లక్ష్మి, కొండల్ రావు, భాగ్య లక్ష్మి, శ్రీ లక్ష్మి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

నేడే నంద్యాలలో సాధికారిక బస్సుయాత్ర

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాధికారిక బస్సుయాత్ర నేడు నంద్యాల పట్టణంలోకి మూడు గంటల సమయంలో చేరుకుంటుందని నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు సంక్షేమ పథకాలు ఎన్నో ఇవ్వడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల గురించి వివరాలను ప్రజలకు తెలియ జేయడం ముఖ్య ఉద్దేశమన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. సాధి కారిక బస్సుయాత్ర జిల్లా కేంద్రంలో సాయంకాలం 3 గంటలకు గాంధీ చౌక్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిఇస్తున్నామన్నారు. ఈ సభలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్‌రెడ్డి, నియోజక వర్గ పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేమడూరులో ప్రారంభమైనహెూమం

విశాలాంధ్ర-కల్లూరు : మండల పరిధిలోని రేమడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన లచ్చమ్మ దేవాలయంలో ప్రత్యేక హెూమ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు శుక్రవారం వైసీపీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గణపతి పూజ, పుట్టమన్ను, పాలకొమ్మ, కనకధారా, నవగ్రహ పూజ కలియుగ స్థాపన కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఈసందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో లచ్చమ్మ దేవాలయాన్ని దాతల సహకారంతో నూతనంగా నిర్మాణం చేపట్టడం జరిగిందని గుడి ప్రారంభించేందుకు మూడు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో నిత్యం ప్రత్యేక హెూమ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ఉజ్జీవ సభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: జనవరి 5,6 తేదీలలో పత్తికొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగే సువార్త ఉజ్జీవ సభలను జయప్రదం చేయాలని ఐసిసిసి రాష్ట్ర అధ్యక్షులు కోట మలిగె ఆనంద్ పిలుపునిచ్చారు.శుక్రవారం కృపాప్రార్థన మందిరంలో ఉజ్జీవ సభల గోడ పత్రికలను విడుదల చేశారు.

హిందూ ధర్మ మహెూన్నతమైనది

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : హిందూ ధర్మం సనాతనమైన మహెూన్నతనమైనదని పీఠాధిపతులు ధార్మిక సంఘం అధిపతులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీసాయి సదన్ సమావేశ మందిరం నందు సమర సదా సేవ సమస్త ఆధ్వర్యంలో హిందూ ధార్మిక సమ్మేళన సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా నెరవాడ పీఠాధిపతులు పాండురంగరంగనాథ భారతి స్వామి,రుక్మిణి మాతాజీ, అనంతనంద భారతి తదితరులు పాల్గొన్నారు. ధార్మిక సమ్మేళనంలో భాగంగా హిందూ భక్తులు,చిన్నారులు ప్రధాన రహదారిపై నగర సంకీర్తనలను చేపట్టారు.

ఎమ్మెల్యే ఎర్రకోటకు టికెట్ లేదంటే..

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు :ఆపత్కాలంలో వైసీపీకి అండగా నిలిచిన ఎర్రకోట చెన్నకేశవ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ లేదంటే నియోజక వర్గంలోని 21 మంది ఎంపీటీసీలు,17 మంది సర్పంచులు మూకుమ్మడి రాజీనామాకు సిద్ధమని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జి.కేశన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రకటించారు. అపార అనుభవమున్న నాయకుడిని కాదని బీసీ నినాదంతో టికెట్ లేదంటే పార్టీ క్యాడర్‌తో పాటు మేమంతా పార్టీ పదవులు, పార్టీసభ్యత్వానికి సైతం మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు.

కరిష్మాను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: ఇటీవల విడుదలైన ఎస్సై ఫలితాల్లో ఎమ్మిగనూరుకు చెందిన సెంట్రింగ్ కార్మికుడు రఫిక్, జరీనాల దంపతుల కుమార్తె నబిల్లా కరిష్మా ఎస్సైగా ఎంపిక కావడం ఎమ్మిగనూరుకు ఎంతో గర్వకారణమని టీడీపీ నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు హుసేన్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి తురేగల్ నజీర్ అహమ్మద్, నాయకులు హాజీ బడేసాలు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తల్లిదండ్రులతో పాటు ఎస్సైగా ఎంపికైన కరిష్మాకు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

రైతు సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జనవరి 8,9,10 తేదీలో రాజమండ్రిలో జరుగు ఏపీ రైతుసంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్రకార్యదర్శి కె జగన్నాథం, ఏపీ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి గిడ్డయ్య , జిల్లా కార్యదర్శి వంపన్నగౌడ్‌లు పిలుపు నిచ్చారు. శుక్రవారం కర్నూలు లోని సి.ఆర్.భవన్ నందు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కూడా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఇప్పటివరకు పోరాటం చేస్తున్నది ఏపీ రైతుసంఘమే అన్నారు. నాణ్యమైన విత్తనాల కోసం, నకిలీ పురుగు మందులు అరికట్టడం కోసం, గిట్టుబాటు ధర కోసం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని నిరంతరం రైతుల పక్షాన పోరాడి అనేక విజయాలు సాధించిందన్నారు. జనవరి 8,9,10 తేదీల్లో ఏపీ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్న తరుణంలో పలు తీర్మానాలు చేసి ఆ తీర్మానాల అమలు కై భవిష్యత్ పోరాటాలకు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం పూను కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి మహేష్,రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు సురేంద్ర యాదవ్,రబియా సభ్యులు కొండన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడిలకు గుడిసే కృష్ణమ్మ మద్దతు

విశాలాంధ్ర-ఆస్పరి : అంగన్వాడీల కార్యకర్తలు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించలేని సైకో ముఖ్యమంత్రిని రాబోయే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని ఆదోని టీడీపీ మాజీ ఇన్‌ఛార్జి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం ఏఐటియుసి, సిఐటియూల ఆధ్వర్యంలో అంగన్వాడీల సమ్మె ఐసిడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు 18వ రోజు కొనసాగింది. అంగన్వాడిల వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ప్రమీలమ్మ, విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదోని టీడీపీ మాజీ ఇన్‌ఛార్జి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుడిసె కృష్ణమ్మ అంగన్వాడీల నిరవధిక సమ్మె దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలుపుతూ దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయమైన అంగన్వాడీల డిమాండ్లను అంగీకరించకుండా, మహిళలు అను చూడకుండా రోడ్డుపైకి తెచ్చిన సీఎం జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, కృష్ణమూర్తి సిపిఎం మండల నాయకులు బాలకృష్ణ, ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు హనుమంతు, సీపీఐ సీనియర్ నాయకులు అంజనయ్య, బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, డివైఎఫ్ఐ నాయకులు మురళి, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు సరోజమ్మ, విశ్వకుమారి, ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలో గ్రామ సర్పంచ్ తిమ్మక్క , వైసీపీ నేత నరసప్ప ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి తో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి, వాటి లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకొని రావాలని, తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు అందాలంటే 2024లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. మీ వెన్నంటి ఉండే నాయకులను ఎమ్మెల్యేగా ఆదరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాల ఫలాలను మధ్య దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రశంసించారు. కార్యక్రమంలో రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్,దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు విజేయేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప,ఈరన్న, భీమన్న, మారెన్న, అళ్లయ్య, వీరేష్, ఎంపీడీఓ ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్, ఏఈలు మల్లయ్య,వేణు గోపాల్, సాయికుమార్, ఏపీఓ రామన్న, వీఆర్వో సంజీవరావు, పంచాయతీ కార్యదర్శి మహేంద్ర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి

విశాలాంధ్ర-పెద్దకడబూరు: మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని కంబలదిన్నె, చిన్న కడబూరు, రంగాపురం, తారాపురం గ్రామాలలో పర్యటించి జనసేన పార్టీ కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో జనసేన కార్య కర్తలు సైనికులు లాగాపని చేయాలని, జనసేన, టీడీపీ కూటమితో ఏర్పడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ప్రజల భాగు కొరకు ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని నిరంతరం కృషి చేస్తున్నారని , ప్రజల కోసం విలాసవతమైన జీవితాన్ని వదలి ప్రజాక్షేత్రంలో సామాన్య జీవితాన్ని గడుపుతున్నా రన్నారు. జనసైనికులు అందరూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పవన్ కళ్యాణ్ గారికి అండగా నిలబడాలని అన్నారు. పవన్ కళ్యాణ్ , టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కలిసి మేనిఫెస్టోని రిలీజ్ చేశారని, పూర్తి మేనిఫెస్టోను అమరావతిలో గాని, తిరుపతి బహిరంగ సభలో గాని ప్రజల సంక్షేమ పథకాలు విడుదల చేస్తారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రామంజి, శ్రీనివాసులు, మహదేవ, అంజిరెడ్డి, గోపాల్, రాజశేఖర్,అశోక్, ప్రభుదాసు, మహేష్, ప్రకాష్, బజారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రి దేవి ఆలయ కళాశ ప్రతిష్ట

విశాలాంధ్ర -హెూళగుంద : భక్తులు దాతుల సహకారంతో నిర్మించిన గాయత్రి దేవి ఆలయ గోపుర కళాశ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. గాయత్రీ దేవికి పూజారి జక నచరి ప్రత్యేక పూజలు చేశారు . పూజారులు పురోహితుల వేద మంత్రోచ్ఛరణ ఘోషాలతో నూతన కలశాన్ని ప్రతిష్టించారు .నూతన కలస దేవి ఆలయానికి దానం చేసిన ఈ గోవింద్ గౌడ్ మరియు కుటుంబ సభ్యులను భక్త బృందం వారు శాలువా కప్పి పూలమాలలు వేసి దేవి తీర్థ ప్రసాదాన్ని అందించి ఘనంగా సన్మానించారు. పూజారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతనతో మెలగాలని ఆధ్యాత్మికత కొరవడం వల్ల సమాజంలో ఎన్నో నేరాలు ఘోరాలు జరుగుతున్నాయన్నారు .నూతన ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు భక్తులు, రాజకీయ నాయకులు అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థలు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులతో దేవి ఆలయం కిటకిటలాడింది ప్రతిష్టాపన ఈ కార్యక్రమం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో మండల టిడివి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య మాజీ మండల టీడీపీ కన్వీనర్ గజ్జహల్లి సిద్ధప్ప ,మాజీ ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పంపాపతి ,వెంకటేష్ ,మల్లేష్ ,నాగప్ప ,వీరన్న ,భువనేశ్వర్ గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్ ,దిడ్డి మల్లయ్య ,భజని మల్లయ్య, దిడ్డి చిన్న మల్లయ్య ,పూజారి జకనచరి, మహేష్ స్వామి ,ఆలయ నిర్వాహకులు కృష్ణ ,సూరన్న, ఈరప్ప ,భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : వెనుకబడిన ఆదోని ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తమ వంతుగా కృషి చేయాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవి శెట్టి ప్రకాష్, మైనార్టీ సంఘం జిల్లా చైర్మన్ ఎం.ఎండి.నూర్ కోరారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆదోని ప్రాంతం వివిధ రకాల వ్యాపార సముదాయాలు దినసరి కోట్లలో టర్నోవర్ జరుగుతుందని ఆదోని అభివృద్ధి చేయడంలో అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో విఫలం చెందారని సబ్ కలెక్టర్కు వివరించారు. ఆదోని ప్రాంతం అభివృద్ధి చెందితే ప్రజలు మాకు మాట వినరేమో అనే ఒక కుట్రపూరితంగా వెనుకబాటు తరానికి పాలకులే శాపకులుగా మారారని విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ రవి సీజన్లో ఈ ఏడాది తీవ్రమైన లోటు వర్షపాతం నమోదయిందని, గ్రామాల్లో పూర్తిస్థాయిలో రైతులు వలస బాట పట్టి గ్రామాలు కాలయాయని ప్రతి రైతుకు ఆర్థిక సాయం చేసి ఆదుకునే విధంగా కృషి చేయాలన్నారు. కరువు నిలువెత్తుల దర్శనమిస్తున్న పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కరువు సహాయక చర్యలు చేపట్టడంలో అలసత్వం విడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తాయన్న ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-సి.బెళగల్:పేదల కోసం కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ కోడుమూరు నియోజక వర్గ కన్వీనర్ మీసాల ప్రేమ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కంబదహోల్ గ్రామంలో నిర్వహించిన భారత్ వికసిత్ యాత్ర కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన భారత్ వికసిత్ గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, అటల్ పింఛన్ యోజన, పీఎంజేవై, పీఎం ఆవాస్ యోజన, పొదుపు ద్వారా రుణాలు, బ్యాంకుల ద్వారా ముద్ర రుణాలు, ఆయుష్మాన్ భారత్ తదితర కేంద్ర పథకాలపై వారు ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఈ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

జగన్‌కు బుద్ధి మారాలంటూ వైయస్ఆర్ విగ్రహానికి వినతి

విశాలాంధ్ర -మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సిపిఐ సీపీఎం వామపక్షాల ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతి తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు మంత్రాలయం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డివిష భాస్కర్ యాదవ్ సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి జయరాజులు ర్యాలీ నిర్వహించి అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం వామపక్ష నాయకులు అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంగన్వాడి వర్కర్స్ కు వేతనం పెంచాలని ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని తదితర అంశాలపై వారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సిపిఐసిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు